# బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు


పెన్‌పహాడ్ : ధర్మాపురం కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

- 50ఏండ్లలో చేయని కాంగ్రెస్ ఇప్పుడేం వెలగబెడుతది
- హాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- గోదావరి జలాల సాక్షిగా కారు గుర్తుకే తమ ఓటని రైతులు ప్రమాణం

పెన్‌పహాడ్, అక్టోబర్ 28 : సూర్యాపేటలోనే కాదు రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపును మొండి చెయ్యి పార్టీ గాని, రెమ్మలు తెగిన కమలం పార్టీ గాని ఇలా చెప్పుకుంటూ పోతే ఏ శక్తీ అడ్డుకోలేదని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని భక్తళాపురం, ధర్మాపురానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 50యేండ్లలో చేయని అభివృద్ధి ప్రస్తుతం ఏం వెలగబెడుతుందని విమర్శించారు. ప్రజలను మాయ మాటలు చెప్పి ఓట్లు గడించడానికి కొందరు వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ చెల్లని పార్టీలుగా ప్రజల్లో ముద్ర పడ్డాయన్నారు. యువత చేతిలో దేశ భవిష్యత్ ఉందని పని చేసే ప్రభుత్వానికి మద్దతు తెలిపాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో పిట్టల రామకృష్ణ, తాడూరి లింగయ్య, చౌగాని సతీశ్, పిట్టల సురేశ్, చింతకాయల సతీశ్, రాజశేఖర్, నరేశ్, అంజయ్య, వెంకటేశ్‌తో పాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాం రెడ్డి, వావిళ్ల రమేశ్, నెమ్మాది నగేశ్, జుట్టకొండ గణేశ్, నల్లపు రాంమ్మూర్తి, శేషులక్ష్మి పాల్గొన్నారు.

### బుల్లెట్‌పై మంత్రి జర్నీ

ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వెళ్తున్న సమయంలో ఎస్ఆర్ఎస్పీ కాల్వ గట్లపై ఉన్న రైతులతో ముచ్చటించారు. రైతులను చూసి తన కాన్వాయ్ దిగిన మంత్రి కార్యకర్తకు చెందిన బుల్లెట్ తీసుకొని కాల్వ గట్టుపై ప్రయాణం చేశారు. ఎక్కడ రైతులు కనబడితే అక్కడ ఆగి రైతులతో ముచ్చటించారు. 'గోదావరి జలాలు ఎలా వస్తున్నాయి.. పంటలు ఎలా పండుతున్నాయి.. ఎడారిగా ఉన్న తెలంగాణ ప్రస్తుతం పచ్చని మాగాణితో కళకళడుతున్నాయా లేదా.. ఇదంతా ఎవరి పుణ్యం' అని రైతులను అడిగారు. దీనికి వారు స్పందిస్తూ సీఎం కేసీఆర్, మీ కృషి ఫలితమే అంటూ రైతులు జేజేలు కొట్టారు. రైతులతో కలిసి చెట్టు నీడనే కొంతసేపు సేదతీరారు. మాట ముచ్చట్లతో కాలం గడిపిన మంత్రికి తామంతా గులాబీ నీడలో ఉంటామని ఏ పార్టీ నాయకులు వచ్చినా.. ఎన్ని మాయ మాటలు చెప్పినా.. మీ వెంటే ఉంటామని గోదావరి జలాల సాక్షిగా మంత్రికి మద్దతు తెలుపుతూ ప్రమాణం చేశారు.


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

# సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు కౌన్సిలర్ చిలక బత్తిని సౌజన్యా ధనుంజయ్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా గరిడేపల్లి మండలం పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాలకు చెందిన 50మంది యువకులతో పాటు హుజూర్‌నగర్‌కు చెందిన ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్టు అధ్యక్షుడు శ్రీలం వెంకన్న, వైఎస్ఆర్‌టీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్‌రాజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ జనాల గుండెల్లో నిలిచి పోతారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమర్, హరిబాబు, వెంకటేశ్వర్లు, మధు, రాజు, భాస్కర్, రాంబాబు, వీరబాబు, వెంకటేశ్వర్లు, చరణ్, నితిన్, వినయ్, రవి, అరుణ్, అజయ్, శ్రీను పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపునకు సంక్షేమ పథకాలు దోహదం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్‌లో 100మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరిక


కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, అక్టోబర్ 28 : నకిరేకల్ యువత బీఆర్ఎస్ వైపు అడుగులు వేస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల్లోని 100మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ యువతను ప్రోత్సహింపులో భాగంగా ఐటీ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చారన్నారు. మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నకిరేకల్ పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను గెలిపించుకునేందుకు యువత బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కొత్త, పాత తేడా లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పాలడుగు సంపత్, నర్సింగ్ మహేశ్, వంటెపాక ప్రసాద్, సమ్మెట నాగరాజు, కందికంటి భాస్కర్, నల్లగొండ కల్యాణ్, దైద ఆదిత్య, నల్లగొండ అరుణ్, జిల్లా అంజిబాబు, జావిద్, అనిల్, శివ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ కొండ వినయ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు పల్లె విజయ్, చౌగోని సైదులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


మాజీ జడ్పీటీసీ గరినే కోటేశ్వర్‌రావును బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పక్కన పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి

# కాంగ్రెస్, కమ్యూనిస్టులకు భారీ షాక్

- మునగాల, నడిగూడెం మండలాల నుంచి పెద్ద ఎత్తున చేరికలు
- సొంత గూటికి చేరిన సీనియర్ నేత గరినే కోటేశ్వర్‌రావు

కోదాడ, అక్టోబర్ 28 : నియోజవవర్గంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు భారీ షాక్ తగిలింది. మునగాల మండలం నేలమర్రికి చెందిన 20కుటుంబాలు, నర్సింహులగూడేనికి చెందిన 80మంది సీపీఎం కార్యకర్తలు, నడిగూడెం మండల కేంద్రానికి చెందిన 100మంది కార్యకర్తలతో పాటు సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ జడ్పీటీసీ గరినే కోటేశ్వర్‌రావు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలకు వారంటీ లేదని విమర్శించారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సరిహద్దు నుంచి విజయ దుందుభి ప్రారంభమవుతుందని తెలిపారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్, గుండెపంగు గణేశ్, తుమ్మలపల్లి భాస్కర్, కోట మధు, రాయపూడి వెంకటనారాయణ, తుపాకుల భాస్కర్, కట్ట సతీశ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- కస్తాల బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక


ఎమ్మెల్యే కూసుకుంట్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కస్తాల గ్రామ యువకులు

చండూరు, అక్టోబర్ 28 : వచ్చే ఎన్నికలో ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతవుతాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని కస్తాల గ్రామ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం మునుగోడులో జరుగుతున్న అభివృద్ధి చూసి యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఆకారపు గణేశ్, గుండమల్ల సంపత్, లేదండ్ల సైదులు, భూతం అమర్, గుండమల్ల సనత్, బండి అఖిల్, లేదండ్ల శివ, గుండమల్ల సంజిత్, బత్తుల ప్రవీణ్, బరిగల సైదులు, అనిమళ్ల శ్రీను తో పాటు మరో 40 మంది చేరారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ సభ్యులు మెండు ద్రౌపతమ్మ, గుండమల్ల శ్రీనివాసులు, ఊరుగుండ్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ గుండమల్ల వెంకటేశం, దోటి శ్రీనివాసులు, బొమ్మరబోయిన వెంకటేశం, మెండు బ్రహ్మానందరెడ్డి, మెరుగు అంజయ్య, జాల వెంకటేశం, ఆకారపు రవి, జాల రామకృష్ణ, బొమ్మరబోయిన యాదగిరి, చొప్పరి లింగస్వామి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ గెలుపునకు శ్రేణులందరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. పట్టణంలో శనివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మహిళా సెల్ పట్టణ అధ్యక్షురాలు ఎండీ.సుల్తానాతో పాటు 4మంది మైనార్టీ మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న వారికి అండగా నిలిచి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ వివరించి కారు గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, జిల్లా నాయకులు తడక రమేశ్, అంకం పాండు, చింతకింది కిరణ్, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, కర్నాటి రవీందర్, పెద్దల చక్రపాణి, దేవరాయకుమార్, కుడికల అఖిల బలరాం, కో ఆప్షన్ సభ్యులు నుస్రత్ సుల్తానా, జల్ది నర్సింహ, అజ్జు, రావుల శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.